ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 06.12.2025 సమయం : 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్లగొండ జిల్లా దేవరకొండలో ఈ రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

2.ఇండిగో విమాన రాకపోకలలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితి మెరుగుపడుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు చెప్పారు.

3. ఫ్యూచర్ సిటీతో పాటు అన్ని రంగాల్లో రాష్ట్ర సమగ్ర వృద్ధికి అన్ని పార్టీలు , కేంద్ర ప్రభుత్వం సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

4. రాష్ట్ర ంలో ఈరోజు రాత్రి నుంచి చలిగాలుల తీవ్రత మరింత పెరుగుతుందని , ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది.

AVIATION- GOVT

ఇండిగో విమానాల రాకపోకలలో ఆలస్యం , ఆ విమానాల రద్దు పరిస్థితి మెరుగుపడుతోందని , ఈ రోజు నుండి విమానాశ్రయాలలో వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు చెప్పారు. విమానాశ్రయాలలో బకాయిలను తగ్గించడంపై ప్రభుత్వం ప్రధాన దృష్టి పెట్టిందని , సంబంధిత భాగస్వాములతో చురుకుగా వ్యవహరిస్తోందని అన్నారు. మంత్రి నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ , పిల్లలు, తల్లులు, సీనియర్ సిటిజన్లు , వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అన్ని విమానాశ్రయాలు , విమానయాన సంస్థలతో కలిసి పనిచేస్తోందని అన్నారు.

బైట్- రామ్ మోహన్ నాయుడు

NSD

**CM REVANTH**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ రోజు నల్లగొండ జిల్లా దేవరకొండలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేస్తారు. దేవరకొండలోని బీఎన్‌ఆర్ కాలనీలో 2 కోట్ల రూపాయిలతో చేపట్టిన పార్కు నిర్మాణం, ప్రభుత్వ బాలుర కాలేజీలో 2 కోట్ల రూపాయిలతో చేపట్టిన స్టేడియం, వాకింగ్ ట్రాక్ నిర్మాణం , రెండున్నర కోట్ల రూపాయిలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం దేవరకొండ శివారులోని శేరిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఇదే వేదిక ద్వారా మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల విలువగల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేస్తారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సభకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన వివరాలపై మా ఆకాశవాణి ప్రతినిధి జీ. రామకృష్ణ మాట్లాడుతూ...

(బైట్)

పీటీసీ, నల్లగొండ

**ఇండిగో క్రైసిస్**

దేశవ్యాప్తంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ నడిపే విమనాల రాకపోకలకు వరుసగా నాలుగోరోజు అంతరాయం కలిగింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌కు రావాల్సిన 26 ఇండిగో విమానాలు రద్దు కాగా , హైదరాబాద్ నుంచి వెళ్లాల్సిన 43 ఇండిగో విమానాలు రద్దు అయినట్లు విమానాశ్రయాధికారులు తెలియజేశారు. ఇండిగో

సంక్షోభం వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా 37 రైళ్లకు 116 అదనపు కోచ్‌లు అనుసంధానించినట్లు భారతీయ రైల్వే ప్రకటించింది. అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లో అదనపు చైర్ కార్, స్లీపర్ క్లాస్ కోచ్‌లను కూడా ఏర్పాటు చేసింది. వీటితోపాటూ ప్రయాణికుల కోసం అదనంగా ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతున్నట్లు చెప్పింది.

డెస్క్

**అంబేడ్కర్ వర్ధంతి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, వివిధ సంఘాలు ఆయన ఘనంగా నివాళలులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారని కొనియాడుతూ... ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు నివాళులర్పించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహబూబ్నగర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం దేశానికి అత్యంత ఆవశ్యకమని ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. ఆసిఫాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

డెస్క్, పీటీసీ, ఆసిఫాబాద్, మహబుబ్ నగర్

**హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం**

అంకితభావంతో పనిచేస్తున్న హోంగార్డుల సేవలకు గౌరవం దక్కాలి అని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వారికి ఆయన వారికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

డెస్క్

**మంత్రి పొన్నం ప్రభాకర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విషన్ తెలంగాణ 2047 కి సంబంధించిన గ్లోబల్ సబ్మిట్ ఈ నెల 8, 9 తేదీలలో జరుగుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లోని చైతన్యపురి మహాశక్తి ఆలయంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి ఆయన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధానమంత్రి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆహ్వానం అందించిన్నట్లు తెలిపారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఫ్యూచర్ సిటీతో పాటు అన్ని రంగాల్లో సమగ్ర వృద్ధికి అన్ని పార్టీలు, కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

పీటీసీ, కరీంనగర్

**BJP STATE**

అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడిచినా హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ

బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నాచౌక్‌లో రేపు మహాధర్నా చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు.

డెస్క్

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు రాత్రి నుంచి చలిగాలుల తీవ్రత మరింత పెరుగుతుందని , ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని చెప్పింది. ఆసిఫాబాద్ జిల్లాలలోని సిర్పూర్ లో ఈ రోజు ఉదయం 6 గంటలకు అత్యల్పంగా 8.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ , నిజమాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో పది డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

PN

**సిరిసిల్లా బైట్**

పరిశ్రమలలో పనిచేసే చోట , పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు జరగకుండా , యజమానులతో పాటు అధికారులు చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ఆపెరల్ పార్కులో పరిశ్రమల యజమానులు, , ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ....

**(బైట్)**

పిటిసి, సిరిసిల్ల

**డీకే అరుణ**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ , వార్డు సభ్యుల పదవులను వేలం వేస్తే... చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అధికారులకు సూచించారు. మహబూబ్ నగర్ లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలన్నారు.

(BYTE)

PTC, Mahabubnagar

**వరంగల్**

ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని , ప్రతి ఒక్కరికి ఎన్నికల నియమావళి వర్తిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, విద్య వైద్య ఆరోగ్యశాఖ, ఐకెపి, ఆరోగ్యశ్రీ, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, సీఆర్పీలు, ఆర్ పి లు, ఒప్పంద పద్ధతిన ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులకు ఎన్నికల నియమావళి వర్తిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారానికి వీరు దూరంగా ఉండాలని సూచించారు. ప్రచారంలో పాల్గొన్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పీటీసీ, వరంగల్

**మెదక్ జిల్లా**

మెదక్ జిల్లాలోని గ్రామపంచాయతీలలో సర్పంచ్ , వార్డ్ మెంబర్ల ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. సాధారణ పరిశీలకులు భారతి లగ్పతి నాయక్ ను కలిసి , జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆమెకు వివరించారు.

పీటీసీ, మెదక్

**యాదాద్రి-సర్పంచ్**

గ్రామపంచాయతీ ఎన్నికల  మరో విడత  విడత నామినేషన్ల దాఖలు నిన్న రాత్రి వరకు కొనసాగింది. యాదాద్రి జిల్లాలో  మొత్తం 124 గ్రామ పంచాయతీలు ఉండగా 513 నామినేషన్లు వచ్చాయి. 1086 వార్డులకు  ,  మొత్తం 3050 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలియజేశారు.

పీటీసీ, యాదాద్రి

**సిరిసిల్లా గ్రామ పంచాయతీ**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మూడో విడత నామినేషన్లకు నిన్న చివరి రోజు కావడంతో... ఎల్లారెడ్డి పేట, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో 87 సర్పంచ్, 759 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. నిన్న రాత్రి 10.30 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు.

పీటీసీ, సిరిసిల్లా

**భద్రాద్రి గ్రామ పంచాయతీ**

భద్రాద్రి జిల్లావ్యాప్తంగా  22 మండలాల్లోని  471 గ్రామపంచాయతీలకు మొదటి విడతలో  8 మండలాలకు ఈనెల 11న, 2వ విడతలో 7 మండలాలకు 14న, 3వ విడతలో 7 మండలాలకు 17న స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం  4,242 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి... అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని  కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

పీటీసీ, భద్రాద్రి

**భద్రాద్రి**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో  నిన్న రాత్రి 'చుక్కసురదహనం' కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పురాణాలలో ప్రస్తావించే చెడు శక్తుల నాశనానికి సూచకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఆలయ ఈవో దామోదర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు చేసి , ఈ వధ ఘట్టాన్ని నిర్వహించారు.

పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం